**26.06.2003**

డిబిఓడి . బి.సి.లీగనెం.113/ 09.12.001/ 2002-03

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు

(ఆర్ఆర్‌బిలను, ఎల్ఎబిలను మినహాయించి)

ఆర్యా!

**చెక్కులు మన్నించకపోవడం - వాటి విధానాలు**

జనవరి 1992లో గ్రైపోరియా సంఘం ప్రతిపాదనలు అమలు చేయాలని సూచించిన విషయం మీకు తెలిసిందే. మన్నించని చెక్కులను, సాధనాలను వినియోగదారుకు పంపడం/వాపస్ చేయడం అనేది ఏ మాత్రం ఆలస్యం చేయకుండా 24 గంటలలోగా చేయాలి. (నిర్దేశం. నెం.3-36 - మా గస్తీ పత్రం - డిబిఓడి నెం.బిసి 740/09.07.001/ 91-92 తే. 28-1-92)

2. సంయుక్త పార్లమెంటరీ సంఘం **(సపాస/జెపిసి)** స్టాక్ మార్కెట్ స్కామ్‌ను పరిశోధించి ఆర్‌బిఐ నిర్దిష్ట మార్గదర్శకాలను బ్యాంకులకు ఇచ్చి స్టాక్ ఎక్చేంజ్‌లనుంచి వచ్చే మన్నించని చెక్కులపట్ల పాటించమని సూచించాలి. అని ప్రతిపాదించింది (పేరా 5.214). దానికి అనుగుణంగా, **సపాస/జెపిసి** ప్రతిపాదనలకు అనుకూలంగా విస్తృత సూచనలుచేసి అన్ని మన్నించని చెక్కులను వాపసు చేసే విధానాలను సమీక్షించింది.

3. పై సూచనలకు అనుగుణంగా మన్నించని చెక్కుల విషయంలో బ్యాంకులు ఈపాటికే సముచిత పద్ధతులు రూపొందించుకున్నాయి. అయినా పరిస్థితికి అనుగుణంగా పద్ధతులను ఒక ఒరవడిలో ఉంచాలి. కాబట్టి ప్రస్తుతం ఉన్న సూచనలకు అదనంగా మరికొన్ని సూచనలను (ఈ గస్తీ పత్రంలోని 4వ పేరా) **అన్ని** మన్నించని చెక్కులకు - నిధులు చాలినంత లేకపోయినా, స్టాకు ఎక్చేంజి లావాదేవీల పరిష్కారానికి కాకపోయినా - పాటించాలి.

**4. మన్నించని చెక్కుల వాపస్ / తిప్పి పంపే విధానం**

(1) వాపస్ చేసే నిర్ధారిత క్రమశిక్షణను పాటిస్తూ క్లియరింగ్ కేంద్రాలు ఏకరూప నియమావళి, బ్యాంకర్ల క్లియరింగ్ కేంద్రాల నియమాల ప్రకారం క్లియరింగ్ కేంద్రాలు చెల్లింపు చేసే బ్యాంకులు వాపస్ చేయాలి. ఆ మన్నించని చెక్కులు వసూలు చేసే బ్యాంకులు అందుకొని తక్షణమే చెల్లింపుదార్లకు / చెక్కు రాసిన వారికి వాపస్ చేయాలి.

(2) బ్యాంకులోనే రెండు ఖాతాల మధ్య బదిలీ లావాదేవీల ద్వారా పరిష్కారమయ్యే

విషయంలో, చెల్లింపు బ్యాంకుకు నేరుగా అందిన చెక్కులను తక్షణమే రాసినవారికి / చెల్లించే వారికి తక్షణమే అందజేయాలి.

(3) అన్ని ఖాతాలలోని నిధుల కొరతవల్ల మన్నించని చెక్కుల విషయంలో మెమో జత చేస్తూ నిధుల కొరత అనే కారణం సూచించాలి.

## 4.2. మన్నించని చెక్కుల గురించి సమాచారం

(1) రూ. కోటి, అంతకుమించిన మొత్తానికి మన్నించని చెక్కుల సమాచారాన్ని బ్యాంకుల ఎమ్ఐఎస్‌లో భాగంగా చేయాలి. సంబంధిత శాఖలు అటువంటి సమాచారాన్ని వారి నియంత్రణ కార్యాలయానికి /ప్రధాన కార్యాలయానికి తెలపాలి.

(2)స్టాక్ ఎక్ఛేంజ్‌లకు చెల్లింపు చేసిన చెక్కులు మన్నించక పోయినప్పుడు సదరు సమాచారాన్ని విడిగా చెక్కుల మొత్తం ఎంత ఉన్నా బ్రోకర్ ఎంట్రీలకు సంబంధించిన ఎమ్ఐఎస్‌లో భాగంగా భావించి సంబంధిత ప్రధాన కార్యాలయానికి / కేంద్ర కార్యాలయానికి తెలపాలి.

## 4.3. తరచూ చెక్కులు మన్నింపుకు రాకపోయినప్పుడు

(1) వినియోగదారుల్లో ఆర్థిక క్రమశిక్షణ అమలుకు గాను, బ్యాంకులు ఖాతాల కార్యకలాపాల్లో చెక్కు వసతిని ప్రవేశ పెడుతున్నప్పుడు ఒక కోటి అంతకు మంచి మొత్తాన్ని ప్రత్యేక ఖాతాదారునుంచి చెల్లింపు జరుపుతూ చెక్కు జారీ చేసి సదరు చెక్కులు ఆర్థిక సంవత్సరంలో నాలుగుసార్లు, ఖాతాలో నిధుల కొరత మూలంగా చెల్లని పక్షంలో, తాజాగా చెక్కు పుస్తకం జారీచేయకూడదు. ఆ కరెంటు ఖాతాను బ్యాంకు నిర్ణయం తీసుకొని మూసివేయవచ్చు. నగదు పరపతి ఖాతా, ఓవర్‌డ్రాఫ్టు ఖాతాల విషయంలో కొనసాగింపు అవసరం లేదా ఈ పరపతి వసతులు, ఈ ఖాతాల చెక్కుల వసతులను సముచిత అధికారులు అంటే మంజూరు చేసే అధికారులు కాని వారు సమీక్షించాల్సి ఉంటుంది.

(2) ప్రస్తుత ఖాతాలకు పైన నియమం (1) వర్తించే ముందు కొత్త చెక్కు పుస్తకం జారీ జేసేముందు వారికి కొత్త షరతును లేఖ ద్వారా తెలియపరచాలి.

(3) ఆర్థిక సంవత్సరంలో ప్రత్యేక ఖాతాదారు డ్రా చేసిన చెక్కు మూడోసారి చెల్లకపోతే సంబంధిత కక్షిదారుకు పై షరతులు దృష్టికి తెచ్చి, నాలుగోసారి చెక్కు చెల్లకపోతే చెక్కు వసతిని అదే ఖాతాలో ఆర్థిక సంవత్సరంలో నిలిపివేయడం జరుగుతుందని హెచ్చరించాలి. ఒకవేళ బ్యాంకు భావిస్తే సదరు ఖాతాను మూసి వేస్తామని తెలపవచ్చు.

## 4.4. సాధారణం

(1) ఫిర్యాదిదారు (అంటే చెల్లింపు పొందేవారు/ మనించని చెక్కు ఉన్నవారు) తరపున

మన్నింపు పొందని చెక్కు విషయంలో సాక్ష్యం రాబట్టే విషయంలో న్యాయస్థానం, వినియోగదారు సంఘం లేదా ఇతర సమర్థ అధికారం ముందు బ్యాంకులు పూర్తి సహకారం అందించాలి. మన్నించని చెక్కుల పత్రపరమైన సాక్ష్యాలను ఇవ్వాలి.

(2) 2003- 04 సం॥మొదటి మూడునెలలతో ఆరంభించి, అంటే జూన్ 2003లో బ్యాంకులు వారి ఆడిట్ / యాజమాన్య సంఘం ముందు 4.2లో సూచించిన అంశాల గురించి సమ్రగీకృత సమాచారాన్ని ప్రతీ త్రైమాసికానికి అందించాలి.

5. వారి వారి మండళ్ళ ఆమోదంతో బ్యాంకులు సముచిత పద్ధతులను మన్నించని చెక్కుల విషయంలో పాటించడంతోపాటు నివారణోపాయాలు ఆచరించి బ్యాంకు ఉద్యోగులతో లేదా ఇతర వ్యక్తులు, చెక్కు పొందే వారితో కలిసి ఆలస్యం చేయడం లేదా చెల్లింపుదారు చెక్కు చెల్లని సమాచారం అందించకపోవడం లేదా అటువంటి చెల్లని చెక్కు వాపస్ చేయడానికి ఆలస్యం వంటివి నివారించాలి. బ్యాంకులు కావలసిన అంతర్గత మార్గదర్శకాలను వారి అధికారుల, ఉద్యోగులకు ఏర్పరిచి వాటిని కఠినంగా పాటించేలా అనువర్తించాలి. సమర్ధవంతంగా సమాచారాన్ని అందించి లక్ష్యాన్ని సాధించి, మన్నించని చెక్కును రాసినవారికి అందించేయాలి.

6. సమాచారం అందిందని తెలియజేయండి.

మీ విధేయుడు

**సిఆర్ మురళీధరన్**

(చీఫ్ జనరల్ మేనేజర్)